स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत - उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

# ప్రేమలో ఏముంది పెన్నిధి!

## భమిడిపాటి సోమయాజి



"రా వదినా! రా! ఈరోజు మీ అన్నయ్య రిటైర్ మెంట్. కాస్సేపు కూర్చో. ఆయన వచ్చేస్తారు" అంది సౌమ్య పక్కింటి పావనితో.

"అందుకే వచ్చాను ఈ వేంకటేశ్వరస్వామి అలివేలు మంగ ఫోటో అన్నయ్యకి ప్రెజెంట్ చేద్దామని తెచ్చాను"

ఇంతలో, సుగుణమూర్తి ఆఫీస్‌లో వేసిన పూలదండతోసహా ఇల్లు చేరాడు.

పావని తను తెచ్చినఫోటో ఇస్తూ, "మీ పదవీ విరమణ సందర్భంలో నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరిద్దరూ ఈ ఫోటోలోని దేవతా మూర్తుల్లా, సుఖ సంతోషాలతో, శాంతిగా వుండాలనికోరుకుంటు న్నాను" అంది పావని.

"థేంక్స్ అమ్మా!"

"నే వస్తానన్నయ్యగారూ! వదినకి ఈ రోజు ఆఫీస్‌లో జరిగిన విశేషాలు చెప్పండి" అని నిష్క్రమించింది.

***

సుగుణ మూర్తికి రిటైరయి అప్పుడే ఆర్నెల్లయి పోయింది. ఈ ఆర్నెల్ల బట్టి అస్తమానూ ఇరుగు పొరుగు ఆడవాళ్ళు వచ్చి కూర్చోవడం సౌమ్య వాళ్లకి కాఫీలూ, నీర్సంగా వున్న వాళ్లకి హార్లిక్స్ వగైరా ఇవ్వడం జరుగుతోంది. ఏమిటో ఈ ఖర్చంతా. సర్వీస్ వున్నన్నాళ్ళూ తను ఎంత ఖర్చయినా పట్టించుకో లేదు. ఇప్పుడు పెన్షన్‌తో కాలక్షేపం చెయ్యాలి. ఈ మాటే సౌమ్యతో చెప్పి, కొంత ఖర్చు తగ్గించమ న్నాడు.

"నేనేం దుబారా చెయ్యడం లేదు" అంది.

నేనురిటైర్ అయిన తర్వాత సుఖంగా విశ్రాంతిగా

వుందామనుకున్నాను.

ఓ రోజు మధ్యాహ్నం వేసంకాలం ఎండ పేల్చే స్తున్న సమయంలో, పావని గారు నలుగురు ఆడా ళ్ళతో వచ్చి కాలింగ్ బెల్ కొట్టింది.

మంచి నిద్రలో వున్న సుగుణమూర్తి, తనకి నిద్రా భంగం అయినందుకు బాధపడ్డాడు. ఎవరో అనుకుంటూ తలుపు తీసి కొంచెం ముఖం చిట్టించి, ''సౌమ్య ఇంట్లో లేదు వచ్చిన తర్వాత చెపుతాను'' అని వాళ్ళు వెళ్లిపోతూంటే తలుపు వేసేసాడు, మళ్ళీ నిద్రలోకి జారుకుందామని.

'ఏదో ఇన్నాళ్ళకి నా భార్యయింట్లో లేదు కదా ప్రశాంతంగా నిద్ర పోదామనుకుంటే వీళ్ళొచ్చి నా నిద్ర కాస్తా చెడకొట్టారు' అనుకున్నాడు.

''అయినా పావని వదినా నాకు తెలియక అడు తున్నా. సౌమ్య భర్త ఆ మొహం అలా పెట్టాడేమిటి. రిటైర్ అయితే, ఉద్యోగంలో వున్నప్పుడు పెద్ద వూడ పొడిచినట్లు, అస్తమానూ యిక నిద్రపోవడమేనా''

''అవును నేను బాధపడ్డాను ఇంకా పూర్తిగా మనం వెళ్లక ముందే  ఆ తలుపు భళ్ళుమని వేసే శాడు. ఇతని పని చెప్తా. నా సంగతి తెలుసుకదా! మంచికి మంచి చెడుకి చెడూ'' అంది పావని.

''పైగా రిటైరయినప్పుడు దేవుడి ఫోటో యిచ్చా''.

***

ఓ రోజు సుగుణమూర్తి మార్నింగ్ వాక్‌కి వెళ్ళి నప్పుడు, ''సౌమ్యా'' అంటూ వచ్చింది పావని.

''రా వదినా! కూర్చో ఇదిగో ఈ పిండి ఒక్క వాయి రుబ్బేసి వస్తాను. చాలా మట్టుక్కి నలిగి పోయిందిలే. కలిసి కాఫీతాగుదాం''.

''ఔను పొద్దునే ఈ వీర రుబ్బుడు ఏమిటి అయినా ఒక వెట్ గ్రైండర్ కొనుక్కోమని నీకు చాలా సార్లు చెప్పాను. నువ్వు విన్లేదు ఆ రిటైర్ మెంట్ డబ్బులో నైనా కొనుక్కో'' అంది పావని.

''అదే చెప్పాను ఆయనకి. పైగా అస్తమానూ ఇంట్లోనే కూర్చుని నానా రకాలూ చేయించుకుని తింటున్నారు.''

''నాకు అన్నీ తెలుసు. అన్నీ చేయించుకు తినడం కాదు. నిన్ను వేయించుకు తింటున్నాడు'' అంది పావని.

''ఔను ఆ మాట నిజమే. ఏమిటో పావని వదినా ఈ మొగాళ్లకి రిటైర్‌మెంట్ వుంది గాని, మన ఆడాళ్ళు మాత్రం జీవితాంతం వంటలు చెయ్యవలసిందేనా. ఈ మొగాళ్ళు దిమ్మచెక్కల్లా ఇంట్లో కూర్చుంటారు'' అంటుంటే సుగుణమూర్తి వచ్చాడు.

''ఏం లేదు కొంచెం కాఫీపొడి ఇయ్యి. తెప్పించి యిచ్చేస్తా'' అని ఏం ఎరగనట్లు వెళ్లిపోయింది పావని.

''ఏమిటి ఈవిడ సూర్యోదయంతో పాటే వచ్చే స్తోంది''

''కాఫీపొడి తీసుకెళ్ళడానికి వచ్చింది''

******

తర్వాత ఓ రోజు మధ్యాహ్నం సుగుణమూర్తి ఏం తోచక ఆఫీస్‌కి వెళ్ళాడు. అతను వెళ్ళగా చూసి చక్కా వచ్చింది పావని ''ఏం చేస్తున్నావ్'' అంది.

''ఏం లేదు మీ అన్నయ్యకి మైసూర్‌పాక్ తయారు చేస్తున్నాను''

''నీకు డయాబిటిస్ కదా అన్నయ్య ఒక్కడి కోసం అంత శ్రమపడతావెందుకు ఏదో మిఠాయి షాపులో కొనుక్కోమను.''

''ఏమిటో వదినా ఆయనకి ఇంట్లో చేసినవే యిష్టం. అయన రిటైర్ అయినా తర్వాత, ఊళ్ళపే ర్లతో వున్న తినుబండారాలన్నీ చేయించుకుతింటు న్నారు.''

''బందరు లడ్డూ అని, తాపేశ్వరం కాజా అనీ, కాకినాడు కాజా అనీ, మైసూర్‌పాక్ అనీ, మైసూర్ బజ్జీ అనీ, రసగుల్లా అనీ రకరకాలు చేయిస్తున్నారు '' అంది సౌమ్య.

''బాగుంది వరస. మన రాష్ట్రంలోని వూళ్ళపే ర్లతో వున్న అయిటమ్స్ అయితే ఫర్వాలేదు. ఇతర రాష్ట్రాలలోని వూళ్ళ పేర్లతో వున్నవి మనకేం సంబంధం వాళ్ళు తమ బుద్ధి కుశలతతో కష్టపడి


Our Wish HEALTH FOR ALL our Promise
HEALTH INSURANCE FOR ALL



★ GOOD HEALTH POLICY
★ UNIVERSAL HEALTH POLICY
★ MEDICLAIM POLICY
★ NAGRIK SURAKSHA POLICY
★ OVERSEAS MEDICLAIM POLICY

ORIENTAL INSURANCE

Prithvi. Agni.Jal.Aakash.
Sab ki suraksha hamare paas

THE ORIENTAL INSURANCE COMPANY LTD.
REGIONAL OFFICE-HYDERABAD 6-3-871, SNEHALATHA, GREENLANDS, HYDERABAD-500016
VISIT US AT: orientalinsurance.nic.in e-mail: hyd2_oichyd@sancharnet.in
INSURANCE IS THE SUBJECT MATTER OF SOLICITATION




కనిపెట్టిన వంటకాలు తినడానికి, అసలు మనకేం హక్కుంది''

''ఈ మాటే నేనూ అన్నాను దేశం అంతా ఒకటే. మా నాన్న స్వాతంత్ర్య సమరయోధుడు'' అన్నారు.

''అయితే మాత్రం ఇతర రాష్ట్రాల వంటకాలు మనం తినెయ్యడం ఏం మర్యాద. ఆ రాష్ట్రాల ప్రజలకి తెలిసినా బాగుండదు. అసలే జలవివాదాలు. నువ్వే మనుకోకు సౌమ్యా నా మాట విని ఏదైనా ఉద్యోగంలో చేరెయి'' అంది పావని పిల్లాడు ఏదో స్కూల్లో చేర్చమన్నట్లు.

''నేను చెప్పాను వదినా మొత్తం ముప్ఫై ఆరు సంత్సరాలుసర్వీస్ చేశాను. యిక చెయ్యను అంటున్నారు''

''మొగాళ్ళు ముందలాగే అంటారు. మా ఆయనా యిలాగే అన్నారు. అస్తమానం ఏదో వంటకం చెయ్యమని, నా ప్రాణం తీసేస్తూంటే యిక యిది పని కాదని, పన్లో పెట్టేసా. ఇప్పుడు పొద్దున్న తొమ్మిది నుంచి సాయంకాలం ఆరు గంటల వరకూ ఆఫీస్‌లో పడి కొట్టుకుంటున్నాడు. సాయంకాలం యింటికి వచ్చేసరికి నీర్సంతో మాట రాక, 'యిది చెయ్యి అది చెయ్యి' అనడానికి ఓపిక లేక మంచం మీద పడుంటున్నాడు'' అంది పావని.

''అవునా దయచేసి మా ఆయన్ని కూడా ఏదో పన్లో పెట్టించి, పుణ్యం కట్టుకో వదినా'' అంది సౌమ్య.

ఆ రోజు మధ్యాహ్నం తలుపు వేసిన ఘట్టం యింకా కళ్ళముందున్న పావని, ''తప్పకుండా చేద్దాం నా సంగతి తెలుసు కదా'' అంది.

***

ఆ రోజు మధ్యాహ్నం ఆ తలుపెయ్యడం అవమానంగా భావించిన వారిలో ఒకావిడ ''పావనీ ఆ రోజు సౌమ్య భర్తపని చెపుతానన్నావు కోపంగా, ఏం చేశావు'' అని అడిగింది.

''త్వరలోనే ఏదో ఒకటి చేస్తా ఇంట్లో దిమ్మచెక్కలా కూర్చున్న వాడు కూర్చోక, నానా రకాల యితర రాష్ట్రాల వంటకాలు చేసి పెట్టమంటున్నాడట''

''ఎన్నాళ్ళ బట్టి'' అంది ఆరా తీసినావిడ అదేదో జట్టయినట్లు.

''అదే ఫ్రంచి డేట్ ఆఫ్ రిటైర్మెంట్'' అంది పావని.

అటు చేసి యిటు చేసి సుగుణమూర్తిని పన్లో పెట్టేసారు. ఓ ఆర్నెల్ల తర్వాత, పావని వచ్చి ''సౌమ్యా మీ ఆయన మళ్ళీ ఉద్యోగంలో చేరిన తర్వాత నీ మొహం కొంచెం తేటపడింది. అంతక ముందు అస్తమానూ ఆ గ్యాస్ స్టౌ దగ్గరే వుండి నీ మొహం కమిలి పోయేది''.

''ఏదో అంతా నీ దయ వదినా!''

''ఎట్టి పరిస్థితిల్లోనూ ఈ ఉద్యోగం మీ ఆయన మానకుండా చూసుకో! మా ఫ్రెండ్ ఒకావిడ, వాళ్ళ

THE MYSORE PAPER MILLS LTD

Seven Decades of dedication to Paper and the Environment

The Past

Karnataka has always been the home for lofty aspirations, glorious dreams and fulfilled Achievements. Visveswaraya's vision for industrialisation of Karnataka laid the foundation for Mysore Paper Mills in the year 1936 on the Banks of the river Bhadra In Shimoga District. MPM has a modest beginning with a share capital of Rs.25 Lakhs and presently has a share Capital of Rs. 120 Crores with a turnover of over Rs. 350 crores.

The Present

MPM is helping in generating employment for over 5000 people and indirect employment for many more. With the Introduction of Captive forest plantation on 30,000 hectares, the paper industry is no longer an obstacle for ecology but helps in improving the environment. An annual Production of 90,000 TP A of Newsprint 30,000 TP A of Printing & Writing Paper MPM has achieved 110% capacity utilization thereby saving substantial foreign exchange. MPM is more than a modern Paper Mill. It has a complete integrated Sugar Mill with a crushing capacity of 2500 TPD. Bagasse, the by product, is used as raw material in the Paper Mill.

The Future

Meeting the ever growing need for paper and sugar is a challenge indeed. We at MPM have accepted this for the last 7 decades. As we look back with pride, we look ahead with confidence. In short MPM's social responsibility is at its best a story of continuous growth of rapid expansion and of striding progress.


Born to serve mankind and the environment for a common cause

THE MYSORE PAPER MILLS LTD

Regd Office: 16/4, Ali Asker Road, Bangalore- 560 052. Tel: 22262334, 22255459, 22256881, Fax: 080-22253478,
Mills: Bhadravathi- 577 302 (Karnataka) Tel:08282 270201-08. Website:www.mpm.co.in E-mail:mpm@bgl.vsnl.net.in

The Largest Single-Location Integrated Plant Producing Newsprint, Paper & Sugar

ఆయన ప్యాంట్ వేసుకోలేని స్థితిలో వున్నా, తనే ప్యాంట్ తొడిగి ఉద్యోగానికి పంపింది. మొగమహారాజులకైతే ఉద్యోగం నుంచి రిటైర్‌మెంట్. మనమేమో అస్తమానూ, ఆఖరి శ్వాస వరకూ పని చెయ్యాలి. రిటైర్ అయి ఏదో పేపర్ చూస్తూనో, టి.వీ. చూస్తూనో, మంచి నీళ్ళు పట్రా, కాఫీ పట్రా అంటూ హోటల్లో ఆర్డర్ ఇచ్చినట్లు గట్టిగా అవరడం'' అంటూ శ్రీకృష్ణ భగవానుడు, అర్జునుడికి గీతోపదేశం చేసినట్లు చెప్పింది.




''నీవు వట్టి పావనివి కాదొదినా. పరమ పావనివి'' అంది ఆనందంతో సౌమ్య.

''మన పేరుని బట్టి మనం మసులుకో అఖ్ఖర్లేదు. నీకు సౌమ్య అని పేరు పెట్టినంత మాత్రాన నువ్వు సౌమ్యంగా వున్నన్నాళ్ళూ, నిన్ను ఈ లోకం నీ లోకేశ్వరుడూ కూడా బాధపెడుతూనే వుంటాడు.'' ''ఇంకో ఉదాహరణ మీ ఆయన పేరు సుగుణమూర్తి రిటైర్ అయి ఇంట్లో ఇక్కడ గ్లాసు అక్కడ పెట్టకుండా, ఒక శిలా రూపంలో వున్న పతి దేవుడిలా కూర్చోవడం నే చెప్పింది నిజమే కదా సుగుణా ఏమంటావు'' అంది పావని.

''అవును నువ్వు చెప్పింది నూటికి నూరుపాళ్ళు నిజమే. నీవు నాకు తల్లి లాంటి దానవు వదినా''

***

తర్వాత కొంత కాలానికి స్కూటర్ ఏక్సిడెంట్టై సుగుణమూర్తి కాలు విరిగి, ఉద్యోగం మానెయ్యవలసి వచ్చింది. ఒక ఆర్నెల్లు మంచం మీదనే వున్నాడు. చాకిరి చేసి, చేసి సౌమ్య అలసిపోయింది. భర్తమీద జాలిపడింది. అనవసరంగా మళ్ళీ ఉద్యోగం చేయించినందుకు బాధపడింది. కాలు మామూలుగా అయిన తర్వాత, మళ్ళీ ఉద్యోగం చేస్తానన్న సుగుణమూర్తిని వారించింది. అసలు తన వల్లనే మళ్ళీ ఉద్యోగం చెయ్యవలసి వచ్చిందనీ, లేకపోతే కాలు విరిగి వుండకపోననీ, మనో వ్యధతో, ఇదంతా ఆ పావని ప్రోత్సాహంతో జరిగిందని సుగుణమూర్తికి చెప్పేసింది. ఆలు మొగల మధ్య రహస్యాలుండవు కదా.

ఆ రోజు తలుపు వెయ్యడం వల్లనే పావని తన భార్యకి ఇంత నూరిపోసి, తన ని ఉద్యోగంలో పెట్టించిందని గ్రహించిన సుగుణమూర్తి, ''నేను సుగుణమూర్తి నవునో కాదో నాకు సుగుణాలున్నాయో లేదో తెలియదు కాని, మీరు మాత్రం పరమపావనే'' అన్నాడు పావనితో.

''ఔను నేను కూడా మీరు మళ్ళీ ఉద్యోగంలో చేరినప్పుడు వదిన్ని పరమపావని అన్నాను'' అంది సౌమ్య.

''ఆ ఏక్సిడెంట్ దెబ్బతో భార్య భర్తలు ఒకటయిపోయి, తిన్నగా సాగే కథ అనుకోని మలుపు తిరిగింది'' అనుకుంది పరమ పావని బిరుదు సంపాదించుకున్న పావని కూడా కాని పావని.

With Best Compliments From

**Oceanic Clearing & Shipping Company Pvt Ltd**

(Clearing, Container Handling and Transprot Agents)

New No.4, Old No. 30.
Errabalu Chetty St.
First Floor, Chennai - 600 001

Customs Licence No.:R 350
E-mail : oceanic_cs@dataone.in

Telephone : 25246018
25223293
25244843
Fax : 25245839